
batukammanews.com
TEL/2019/78873
బతుకమ్మ
5 నవంబర్ 2026
గురువారం
తాజా వార్తల సద్దిమూట

హిందూ కాలేజ్ ప్రైవేటీకరణకు వ్యతిరేకిస్తాం..!

కేంద్రాన్ని హెచ్చరించిన తెలంగాణ రక్షణ సేన ఛీఫ్ కల్వకుంట్ల కవిత

ఢిల్లీలో ఆందోళన చేస్తున్న విద్యార్థులకు సంఘీభావం



ఢిల్లీ యూనివర్సిటీ పరిధిలోని ప్రతిష్టాత్మక హిందూ కాలేజ్ ను ప్రైవేట్ పరం చేయాలని ప్రయత్నిస్తే ఊరుకునేది లేదని తెలంగాణ రక్షణ సేన చీఫ్ కల్వ కుంట్ల కవిత కేంద్రాన్ని హెచ్చ రించారు. కళాశాల ప్రత్యేక వారసత్వాన్ని, గుర్తింపును కాపా డుకునేలా, కాలేజ్ ను ప్రైవేట్ పరం చేసే ప్రయత్నాన్ని అడ్డుకునేందుకు నెలన్నరగా విద్యార్థులు, కాలేజ్ ప్రొఫెసర్లు చేస్తున్న ఆందోళనకు ఆమె మద్దతు తెలిపారు. బుధవారం హిందూ కాలేజ్ లో ఆందోళన చేస్తున్న విద్యార్థులను కలిసి వారికి సంఘీభావం తెలిపారు. వారి పోరాటానికి తాము అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.

2 లో

– ఢిల్లీ, బతుకమ్మ

ఎంపీ అరవింద్ పనితీరుపై
చర్చకు సిద్ధమా?

బిఆర్ఎస్లీడర్ల కమీషన్ల కారణంగా

ప్యాకేజీ 21 ద్వార ఎకరంకు సాగునీరు అంద లేదు...

జిల్లాకాంగ్రెస్ అధ్యక్షుడు నగేష్ రెడ్డి

2 లో



ఎంపీ ధర్మపురిఅరవింద్ 8 సంవత్సరాల లో జిల్లాకు ఏం అభివృద్ధి చేసి, ఎన్ని నిధులు తెచ్చారు..బిజేపి పార్టీ ఎంపీ బండి సంజయ్ కరీంనగర్ కు స్మార్ట్ సిటీ తీసుకు వచ్చాడని నువ్వు ఎందుకు నిజామాబాద్ కు స్మార్ట్ సిటీ తీసుకురాలేదని జిల్లా కాంగ్రెస్అధ్యక్షుడు నగేష్ రెడ్డి ప్రశ్నించారు. బుధవారం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు నగేష్ రెడ్డి, నగర కాంగ్రెస్ అధ్యక్షుడు బొబ్బలి రామకృష్ణ, మేయర్ ఉమారాణిలతో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడునగేష్ రెడ్డి మాట్లాడుతూ ... జిల్లా ముఖ్య కాంగ్రెస్ నాయకులు అక్టోబర్ 24వ తేదినముఖ్యమంత్రి ని కలిసి ఆర్ ఓ బి పై చర్చించి జీవో విడుదల చేస్తున్నామని గ్రహించిన అరవింద్ అకస్మాత్తుగా ధర్నా చేపట్టారు ఆరోపించారు. ఆ ధర్నా లో ప్రజలు ఎవరూ కూడా రా లేదని, కేవలంఅరవింద్ ఉనికి కోసం ధర్నా చేశారు, స్కూల్ యాజమాన్యాన్ని బెదిరించి విద్యార్థుల నుతీసుకువచ్చి ధర్నా లు చేశారని విమర్శించారు. నిజామాబాద్ జిల్లాలో పసుపుబోర్డు తీసుకువచ్చానని గొప్పలు చెప్పుకుంటున్న అరవింద్ దీనివల్ల రైతులకు జరిగినలాభమేమి లేదని తెలిపారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్ని చేస్తున్న కూడా కేవలం తమస్వార్థం కొరకు ప్రభుత్వం పై విమర్శలు చేస్తున్నారని అరవింద్ దమ్ముంటే బహిరంగచర్చకు రావాలని సవాల్ విసిరారు. 8 సంవత్సరాల జిల్లాకు నువ్వు చేసిన అభివృద్ధిరెండు సంవత్సరాల 11 నెలల కాలంలో మేము చేసిన అభివృద్ధి పై చర్చకు మేము సిద్ధంగాఉన్నామని మరోసారి కాంగ్రెస్ ప్రభుత్వం పై అబద్ధపు మాటలు మాట్లాడితే ఊరుకునేదిలేదు అని నగేష్ రెడ్డి హెచ్చరించారు.బిఆర్ఎస్ నాయకులు నీళ్లువదిలాలని కాళేశ్వరం వెళ్లడం జరిగిందని 10 సంవత్సరాల పాలనలో లక్షల కోట్ల అప్పుచేశారని ప్రశాంత్ రెడ్డి జిల్లాకు తీసుకువచ్చింది ఏమీ లేదు అని నగర కాంగ్రెస్అధ్యక్షుడు బొబ్బలి రామకృష్ణ విమర్శించారు. సుదర్శన్ రెడ్డి మంత్రి గా గుత్ప,అల్లి సాగర్ ఎత్తిపోతల పథకాల ఎత్తును పెంచి నిజామాబాద్ పట్టణానికి తాగునీరుఅందించడం జరిగిందని, వ్యవసాయానికి నీళ్లు అందిస్తున్నామని తెలిపారు.

– నిజామాబాద్ , బతుకమ్మ

దళిత నేతలకు పీసీసీ తాకీదులు



2 లో

- ఢిల్లీ ఫైట్ పై పార్టీ క్రమ శిక్షణ సంఘం నోటీసులు
- నేడు వేర్వేరుగా విచారణకు హాజరు కావాలని ఆదేశాలు

ఢిల్లీ షాంగ్రిలా హోటల్లో మంత్రి దామోదర రాజనర్సింహా, జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావు మధ్య జరిగిన వాగ్వాదంపై టీపీసీసీ తీవ్రంగా స్పందించింది.

– హైదరాబాద్, బతుకమ్మ

చికిత్స పొందుతూ ప్రవళిక మృతి

- నివాళులర్పించిన మంత్రి పొన్నం ప్రభాకర్
- ప్రవళిక కుటుంబానికి రూ 10 లక్షల ఎక్స్ గ్రేషియా ప్రకటన



2 లో

ఓ ప్రయాణికురాలిఅకారణ కోపం కారణంగా బస్సు టైర్ల కింద పడిన మహిళా కండక్టర్ ప్రవల్లిక చికిత్స పొందుతు చనిపోయింది. కొత్తగూడెంభద్రాద్రి జిల్లా లో అశ్వాపురం వద్ద ఈ కండక్టర్ ను ఆమె బస్సు కిందకి నెట్టి వేయడంతోరెండు కాళ్లు చక్రాల కింద పడి నలిగిపోయాయి.

– మణుగూరు, బతుకమ్మ

ఎంపీ అరవింద్ పనితీరుపై చర్చకు సిద్ధమా?



నిజామాబాద్ నగరానికి ఉమ్మడి రాష్ట్రంలో మెడికల్ కాలేజీతీసుకురావడం జరిగింది ,షబ్బీర్ అలీ డిచ్పల్లి లో 400 కె.వి సబ్ స్టేషన్నిర్మాణం చేశారని గుర్తు చేశారు. సుదర్శన్ రెడ్డి మంత్రిగా ఉన్నప్పుడు ప్యాకేజీ 20,21 కోసం 800 కోట్లు ఖర్చు పెట్టడం జరిగింది, దానికి మీరు 300 కోట్లు ఖర్చు పెడితే జిల్లాలోసుమారు 85 వేల ఎకరాలకు సాగు నీరు అందేదని తెలిపారు. కాని ప్యాకేజీ 20,21ల ను నిర్వీర్యం చేశారనికాళేశ్వరం ప్రాజెక్టు కాంగ్రెస్ ప్రభుత్వం 3600 కోట్ల డిజైన్ తీసుకువస్తే దానికి5000 కోట్లు ఖర్చు చేయడం జరిగింది గుర్తు చేశారు. మీరు అధికారంలోకి వచ్చిన తర్వాత6000 కోట్లు ఖర్చు చేశారు 11 వేల కోట్లు ఖర్చు చేసిన తర్వాత ఎందుకు దాని దానిడిజైన్ మార్చి లక్ష పదివేల కోట్లకు తీసుకుపోవడం జరిగిందని కేవలం మీ కమిషన్ల కోసమేడిజైన్ మార్చి అవినీతి చేశారని రైతులకు ఎక్కడ ఒక్క ఎకరంకు నీరు అందించిన పాపమీరు పోలేదని, మీ స్వార్థాలను కప్పిపుచ్చుకోవడానికి ఉనికిని కాపాడుకోవడానికి కాంగ్రెస్ప్రభుత్వాన్ని విమర్శిస్తున్నారని అన్నారు.కాంగ్రెస్ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాల 11 నెలలు అవుతుంది అని, ఒక పక్క బిఆర్ఎస్బిజెపి నాయకులు కాంగ్రెస్ ప్రభుత్వం పై తప్పుడు మాటలు మాట్లాడుతున్నారని, పిసిసిఅధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు సుదర్శన్ రెడ్డి లకారణంగా జిల్లాకు వ్యవసాయ కళాశాల మంజూరు చేయడం జరిగింది,తెలంగాణ యూనివర్సిటీఇంజనీరింగ్ కళాశాల తీసుకురావడం జరిగిందని అన్నారు.నిజామాబాద్ అర్బన్ లో డివిజన్కు కోటి రూపాయల చొప్పున 60 కోట్లు, జిల్లాలో సుమారు400 కోట్లు అభివృద్ధి నిధులు తీసుకురావడం జరిగిందని, భీంగల్ నుండి హాసర వరకు హైవే తీసుకురావడంజరిగిందని ,భీమ్గల్ లింబాద్రి గుట్ట అభివృద్ధి కొరకు నాలుగు కోట్లు మంజూరు చేయడంజరిగిందని ఆయన అన్నారు. ఈ విలేఖరులసమావేశంలో డిసిసి కోశాధికారి భక్తవత్సలం, ఉపాధ్యక్షులు కౌడపు శరత్ కుమార్,మహిళ నగరఅధ్యక్షులు రేవతి,మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ రాజేంద్ర ప్రసాద్,జిల్లా సేవాదళ్అధ్యక్షుడు బెన్సన్ రాజు, సీనియర్ నాయకులుమీసాల సుధాకర్,డిసిసి ప్రధాన కార్యదర్శి రవి తదితరులు పాల్గొన్నారు

పోలవరం–బనకచర్ల లింకుపై తెలంగాణ ప్రయోజనాలపై ఆందోళన

250 టీఎంసీల మన గోదావరి నీళ్లను గురువు చంద్రబాబుకు గురుదక్షణగా రేవంత్ సమర్పిస్తున్నాడు

నది జలాల వినియోగం పై సర్కార్ కు ఇసుమంతైనా అవగాహన లేదు

తెలంగాణ రక్షణ సేన చీఫ్ కల్వకుంట్ల కవిత

హైదరాబాద్, బతుకమ్మ :పోలవరం– బనకచర్ల లింక్ ప్రాజెక్ట్ కు ఓకే చెప్పటం ద్వారా తెలంగాణ నీటి ప్రయోజనాలను రేవంత్ సర్కార్ ఏపీకి తాకట్టు పెడుతోందని తెలంగాణ రక్షణ సేన చీఫ్ కల్వకుంట్ల కవిత ఆందోళన వ్యక్తం చేశారు. గోదావరిలో తెలంగాణకు దక్కాల్సిన 250 టీఎంసీల నీళ్ల వాటాను తన గురువు చంద్రబాబుకు గురుదక్షణగా రేవంత్ రెడ్డి సమర్పించుకుం టున్నాడని విమర్శించారు. ఎన్ డబ్ల్యూడీఏ ఆధ్వర్యంలో జరిగిన దక్షిణాది రాష్ట్రాల కౌన్సిల్ సమావేశంలో పోలవరం– బనకచర్ల ప్రాజెక్ట్ కు కాంగ్రెస్ ప్రభుత్వం అంగీకరించటం వారి ద్వంద్వ విధానాలను తెలియజేస్తోందంటూ బుధవారం ఎక్స్ లో ట్వీట్ చేశారు. గోదావరి – కావేరి నదుల అనుసంధానం సమ్మక్క సాగర్ (తుపాకులగూడెం) నుంచి చేపట్టాలని కూడా ఎన్ డబ్ల్యూడీఏ సమావేశాల్లో అధికారులు కోరారని చెప్పారు. బనకచర్ల ప్రాజెక్ట్ కు అనుగుణంగా నదుల అనుసంధానం జరిగేలా రేవంత్ సహకరిస్తున్నాడని ఆవేదన వ్యక్తం చేశారు. రేవంత్ రెడ్డి ఆమోదంతోనే ఏపీ ప్రభుత్వం పోలవరం – బనకచర్ల లింక్ ప్రాజెక్టును నదుల అనుసంధానంలో భాగంగా చేపట్టాలని కేంద్రంపై ఒత్తిడి చేస్తోందని చెప్పారు. దక్షిణాది రాష్ట్రాల సమావేశంలోనే కాకుండా కేంద్ర జలశక్తి శాఖ మంత్రి నిర్వహించిన ఏపీ, తెలంగాణ ముఖ్యమంత్రుల సమావేశంలోనూ రేవంత్ రెడ్డి పోలవరం – బనకచర్ల లింక్ ప్రాజెక్టుకు ఓకే చెప్పారన్నారు. కానీ మీడియా ముందు మాత్రం బనకచర్ల ప్రాజెక్ట్ ను వ్యతిరేకిస్తున్నట్లు పచ్చి అబద్దాలు ఆడుతూ తెలంగాణ ప్రజలను మోసం చేస్తున్నారని మండిపడ్డారు.

ముందే హెచ్చరించాం

పోలవరం – బనకచర్ల లింక్ ప్రాజెక్టు తెలంగాణ నీటి హక్కులను కాలరాస్తుందని మొట్ట మొదట ప్రభుత్వాన్ని హెచ్చరించింది తామేనని కవిత గుర్తు చేశారు. 2024లోనే ఏపీ అక్రమ ప్రాజెక్టును అడ్డుకోవాలని తెలంగాణ జాగృతి తరఫున డిమాండ్ చేశామన్నారు. కానీ ఈ ప్రభుత్వానికి కనీసం సోయి లేకుండా పోయిందని విమర్శించారు. ఓవైపు బనకచర్ల ప్రాజెక్ట్ ను వ్యతిరేకిస్తున్నామంటూనే లోలోపల సహకరిస్తున్నారంటే ఈ ప్రభుత్వానికి నీళ్ల వినియోగం పై కనీస అవగాహన లేదన్న విషయం అర్థమవుతుందన్నారు. నది జలాల వినియోగంపై ప్రభుత్వానికి ఇసుమంతైనా అవగాహన లేకపోవటం, నిర్దిష్టమైన విధానం లేకపోవటం తెలంగాణకు శాపంగా మారిందన్నారు.

ఇకనైనా రేవంత్ రెడ్డి కళ్లు తెరవాలి

పోలవరం – బనకచర్ల లింక్ ప్రాజెక్టుతో తెలంగాణకు ముప్పు వాటిల్లుతుందని కవిత ఆందోళన వ్యక్తం చేశారు. ఇకనైనా రేవంత్ రెడ్డి కళ్లు తెరిచి మనకు జరిగే నష్టాన్ని గుర్తుంచాలని కోరారు. ఈ ప్రాజెక్ట్ పై కేంద్రం చేపట్టిన అన్ని సంప్రదింపుల నుంచి వైదొలగాలని డిమాండ్ చేశారు. పోలవరం – బనకచర్ల ప్రాజెక్టును అడ్డుకొని తీరాలని డిమాండ్ చేస్తూ ప్రధాన మంత్రికి లేఖ రాయాలని కోరారు. తెలంగాణ నీటి హక్కుల విషయంలో అన్యాయం జరిగితే ఎట్టి పరిస్థితుల్లో సహించేది లేదని హెచ్చరించారు.

హిందూ కాలేజీ ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తాం

130 ఏళ్లుగా ఎంతో మంది మేధావులను అందించిన, చారిత్రక వారసత్వం కలిగిన ఈ కాలేజ్ ను కాపాడుకోవా ల్సిన బాధ్యత మనందరిపై ఉందని అన్నారు. ప్రైవేట్ సంస్థలు ఈ కాలేజ్ నిర్వహణకు నిధులు ఇచ్చినంతా మాత్రాన వారికే దాన్ని కట్టబెట్టాలని చూడటం ఎంతమాత్రం సరికాదన్నారు. యూజీసీ నిబంధనల ప్రకారం డొనేషన్లు ఇస్తున్న ప్రైవేట్ సంస్థలకు పరిమితమైన సౌకర్యాలు మాత్రమే కల్పించాలని సూచించారు. నిధుల వంకతో కాలేజ్ ను ప్రైవేట్ వారికి అప్పగించాలని చూస్తే ఊరుకునేది లేదన్నారు.

కేంద్రం స్పందించకపోతే తీవ్ర ఉద్యమం

నెలన్నరగా విద్యార్థులు, ప్రొఫెసర్లు, కాలేజ్ సిబ్బంది ధర్నా చేస్తున్న కేంద్రం ఎందుకు పట్టించుకోవటం లేదని కవిత ప్రశ్నించారు. విద్యార్థులు అడుగుతున్న ప్రశ్నలకు సమాధానం చెప్పాల్సిన బాధ్యత కేంద్రంపై ఉందన్నారు. కాలేజ్ అడ్మిషన్లలో జరుగుతున్న అవకతవకలు, కాలేజ్ ను ప్రైవేట్ పరం చేసే ప్రయత్నాలపై విద్యార్థులు వ్యక్తం చేస్తున్న ఆందోళనలపై కేంద్రం ఎందుకు మౌనంగా ఉందో చెప్పాలన్నారు. విద్యార్థుల గొంతు నొక్కాలని ప్రయత్నిస్తే ఆందోళనలు మరింత తీవ్రంగా మారే ప్రమాదం ఉందని హెచ్చరించారు. వారికి అండగా తాము నిలబడతామన్నారు. న్యాయబద్ధంగా జరిగే ఏ పోరాటానికైనా తాను మద్దతిస్తానని..హిందూ కాలేజ్ విద్యార్థులు చేస్తున్న పోరాటం న్యాయమైంద న్నారు. వారి ఆందోళనలు పరిగణలోకి తీసుకొని కాలేజ్ ను ప్రైవేట్ పరం చేసే ప్రయత్నాలను మానుకోవాలని కేంద్రానికి సూచించారు.

దళిత నేతలకు పీసీసీ తాకీదులు

ఇద్దరు నేతలకు నోటీసులు జారీ చేసి గురువారం గాంధీభవన్కు రావాలని ఆదేశించింది. టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ వివాదానికి గల కారణాలను ఆరా తీయనున్నారు. అనంతరం క్రమ శిక్షణా చర్యలపై నిర్ణయం తీసుకోనున్నారు.దేశ రాజ ధాని లో జరిగిన ఏఐసీసీ ఇచ్చిన పిలుపు మేరకు ఢిల్లీ లో జరిగిన నిరసనలో రాష్ట్రం నుంచి అందరు నేతలు పాల్గొన్నారు. కానీ కార్యక్రమం అనంతరం జరిగిన వ్యవహారం రచ్చ రచ్చగా మారింది. రాష్ట్రం లో కాంగ్రెస్ పార్టీ సీనియర్ దళిత నాయకులు గా ఉన్న దామోదర రాజా నర్సింహా, సహచర ఎమ్మెల్యే లక్ష్మి కాంత్ రావు తో గొడవ రాష్ట్రం లో సంచలనం గా మారింది. పూర్వపు మెదక్ జిల్లా లో దామోదర రాజా నర్సింహా కు అందోల్ నియోజకవర్గం పెట్టని కోట. ఒకటే సామజిక వర్గం కు చెందిన కామారెడ్డి జిల్లా జుక్కల్ ఏమ్మెల్యే లక్ష్మి కాంత్ రావు ల కేంద్రంగా జరిగిన విషయం గొడవ పెద్దదిగా మారింది.ఈ విషయం లో జుక్కల్ ఏమ్మెల్యే ప్రమేయం లేకుండా గొడవ జరిగిందా అనేచర్చా జరుగుతుంది. కేవలం ఇద్దరు మాదిగ నేతల మద్యం జరిగిన వివాదం ముగింపు అవసరం ఏంతయిన ఉంది

చికిత్స పొందుతూ ప్రవళిక మృతి

గత నెల 25 న ఈ సంఘటన జరిగింది. గత రాత్రి కండక్టర్ ప్రవల్లిక చనిపోయింది. మహిళలకు ఉచితబస్సు పథకం కింద బస్సు ఎక్కిన ఆ మహిళ, తన కొడుక్కి కండక్టర్ టికెట్ అడిగిందని చిన్నపిల్లాడికి టిక్కెట్ ఏమిటంటూ ఆగ్రహం వ్యక్తం చేసి బస్సులో రభస సృష్టించింది. అయితేవయసు ప్రకారం హాఫ్ టికెట్ కొట్టాల్సిందేనని కండక్టర్ చెప్పడంతో పది రూపాయలుచార్జీకి తన దగ్గర పది రూపాయలు చిల్లర ఉన్నా, వంద రూపాయలు ఇచ్చింది. వెంటనే చిల్లరఅడిగింది.చిల్లర లేదంటూ ఆమె టికెట్ వెనక రాసి ఇచ్చింది. అయితే ఆ వెంటనే తనకుచిల్లర కావాల్సిందేనని ఉద్దేశపూర్వకంగానే గొడవ పెట్టుకుని బస్సు రన్నింగ్ లోఉండగా కండక్టర్ ను తోసేసింది . దీంతో బస్సు కింద పడ్డ కండక్టర్ రెండు కాళ్లునలిగిపోయి హైదరాబాద్ కు తరలించి చికిత్స అందిస్తుండగా ఆమె చనిపోయింది.. ఇది వరకుపోలీసులు ప్రవళిక ను బస్ లోనుంచి తోసివేసిన మహిళ ను అరెస్టు చేశారు. అయితే ప్రయాణికురాలిపై హత్య కేసు నమోదు చేయాలంటూమణుగూరు డిపో వద్ద ఆర్టీసీ కార్మికులు ధర్నా చేశారు. ప్రవళిక భౌతిక కాయానికిరాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ నివాళులర్పించారు. ప్రవళిక కుటుంబానికిపది లక్షల ఎక్స్ గ్రేషియా ప్రకటించారు. అమే కుటుంబానికి అండగా ఉంటామన్నారు.

నిజామాబాద్ సెక్యూరిటీ కౌన్సిల్ డిజిటల్ వేదికలు ప్రారంభం



నిజామాబాద్ క్రైం, బతుకమ్మ:నిజామాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో సెక్యూరిటీ కౌన్సిల్కు సంబంధించిన అధికారిక వెబ్సైట్ ,సోషల్ మీడియా హ్యాండిల్స్ను పోలీస్ కమిషనర్ పి. సాయి చైతన్య లాంఛనంగా ప్రారంభించారు. బుధవారం పోలీస్ కమీషనర్ కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో సిపి మాట్లాడుతూ సెక్యూరిటీ కౌన్సిల్ చేపడుతున్న కార్యక్రమాలు ,కార్యకలాపాలు, భద్రతకు సంబంధించిన సమాచారాన్ని ప్రజలకు మరింత చేరువ చేయడంలో అధికారిక వెబ్సైట్ ,సోషల్ మీడియా వేదికలు కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు. ప్రస్తుత డిజిటల్ యుగంలో సాంకేతిక పరిజ్ఞానాన్ని సమర్థవంతంగా వినియోగించుకుంటూ ప్రజలకు అవసరమైన సమాచారాన్ని సులభంగా అందుబాటులోకి తీసుకురావడం అభినందనీయమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో నిజామాబాద్ సెక్యూరిటీ కౌన్సిల్ జనరల్ సెక్రటరీ డాక్టర్ కవితా రెడ్డి ,ట్రెజరర్ కె. సంతోష్ కుమార్ .జాయింట్ సెక్రటరీ రజినీకాంత్ ,వి. దుష్యంత్ ,హిటెన్ బిమాని ,డాక్టర్ శిరీష్ కుమార్ ,కమల్ ఇనాని, కె. శ్రీనివాస్ రెడ్డి, నిజామాబాదు నిజామాబాద్ ఎ.సి.పి ప్రకాష్ , ట్రాఫిక్ ఎసిపి మస్తాన్ అలీ తదితరులు పాల్గొన్నారు.



పేదింటిఆడ బిడ్డల పెళ్లిళ్లకు ప్రభుత్వం భరోసా ఇవ్వాలి...

కల్యాణలక్ష్మి,షాదీ ముబారక్చెక్కుల పంపిణీ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి

అలూర్, బతుకమ్మ:పేద కుటుంబాల్లోఆడ బిడ్డల వివాహాలు ఆర్థిక భారంగా మారకూడదని ఉద్దేశంతో ప్రభుత్వం కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాల ద్వారా ఆర్థిక సహాయం అందిస్తోందని ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి అన్నారు.బుధవారం ఆలూరు మండల కేంద్రంలో ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి ఆధ్వర్యంలోకల్యాణలక్ష్మి, షాదీ ముబా రక్ పథకం లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి మాట్లాడుతూ.పేద, మధ్యతరగతి కుటుంబాలకు ఈ పథకాలు ఎంతో ఉపయోగకరంగా ఉన్నాయని, ఆడ బిడ్డలతల్లి దండ్రులకు ఆర్థికంగా అండగా నిలుస్తున్నాయి పేర్కొన్నారు. అర్హులైన ప్రతిఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించడమే లక్ష్యంగా పని చేస్తున్నామని అన్నారు.ప్రజా సంక్షేమం, అభివృద్ధి కి ప్రాధాన్య తనిస్తూ ముందుకు సాగుతున్నామని తెలిపారు.ఈ సందర్భంగాలబ్ధిదారులకు చెక్కులను అందజేసిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలూర్సర్పంచ్ ముక్కెర విజయ్, కళ్లెడ సర్పంచ్ గంగోల్ల సుస్మితా ప్రళయ్ తేజ్, తాసిల్దార్ మేష్,ఎంపీడీవో లక్ష్మారెడ్డి, డిప్యూటీ తహసీల్దార్ ప్రవీణ్, బిజెపి ఆలూరు మండల అధ్యక్షుడు



సూర శ్రీకాంత్, డాక్టర్ అరుణ్, హర్ష హరీష్, నడిశారం మల్లయ్య, తిరుమల పల్లిసుభాష్, కోతురు గిరీష్ తదితరులు పాల్గొన్నారు.

విజ్ఞాన జ్యోతి నూతనగ్రంథాలయం ప్రారంభం

.ప్రారంభించిన జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతిరెడ్డి రాజిరెడ్డి

అలూర్, బతుకమ్మ: నేటి పోటీ ప్రపంచంలో విజ్ఞానం సంపాదనకు కేవలం ఇంటర్నెట్ ఒక్కటేన రిపోదు అందుకు పుస్తక పఠనం తోడు ఉండాలని కాబట్టి విద్యార్థులు, యువత గ్రంథాలయాన్ని సద్వినియోగం చేసుకోవాలి అని జిల్లాగ్రంథాల య సంస్థ చైర్మన్ అంతిరెడ్డి రాజిరెడ్డి, ఆర్మూర్ నియోజకవర్గ ఇంచార్జీ పోద్దూటురి వినయ్ రెడ్డిఅ న్నారు. ఆలూర్ మండల కేంద్రంలో నూతనంగా 12 వేల పుస్తకాలతో ఏర్పాటు చేసిన విజ్ఞాన జ్యోతి గ్రంథాలయాన్ని బుధవారం జిల్లా గ్రంథా లయ సంస్థచైర్మన్ అంతిరెడ్డి రాజిరెడ్డి, ఆర్మూర్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జి వినయ్కుమార్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గ్రంథాలయాలువిజ్ఞానానికి నిలయాలని, విద్యార్థులు, నిరుద్యోగ యువత తమ



భవిష్యత్తుకు బంగారు బాటలువేసుకోవడానికి గ్రంథాలయాలు ఎంతో ఉపయోగపడతాయని అన్నారు. నూతన గ్రంథాలయంలో సుమారు 12 వేల పుస్తకాలు అందుబాటులో ఉన్నాయని, విద్యార్థులు, పోటీ పరీక్షలకు సిద్ధమయ్యే నిరుద్యోగ యువత కు అవసరమైన పుస్తకాలు ఇక్కడ లభిస్తాయని తెలిపారు. పుస్తక పఠనం ద్వారా జ్ఞానం, ఆలోచనా శక్తి పెంపొందుతాయని, ప్రతి ఒక్కరు చదివే అలవాటు పెంచుకోవాలని సూచించారు. గ్రామీణ ప్రాంతాల్లోవిద్యా, విజ్ఞాన అభివృద్ధి కి గ్రంథా



లయాలు ఎంతో కీలకమని పేర్కొన్నారు. ఈ గ్రంథాలయాన్నివిద్యార్థులు, యువత సద్వినియోగం చేసుకొని ఉన్నత లక్ష్యాలను సాధించాలని ఆకాంక్షించారు.ఈకార్యక్రమంలో ఆలూరు గ్రామ సర్పంచ్ ముక్కెర విజయ్, ఉపసర్పంచ్ ఏలేటి పద్మ మోహన్ రెడ్డి,వీడీసీఅధ్యక్షుడు కళ్లెం మోహన్ రెడ్డి, ఆర్మూర్ మార్కెట్ డైరెక్టర్ వైయస్ మల్లారెడ్డి, గ్రామ శాఖఅధ్యక్షులు పెండా ఉదయ్, నాయకులు మాజీ సొసైటీ చైర్మన్ కళ్లెం భోజ్ రెడ్డి, గ్రామ పంచాయ తీపాలకవర్గ సభ్యులు, నాయకులు, విద్యార్థులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

విప్లవోద్యమ అమరవీరులకువిప్లవ జోహార్లు. . .

జేసీఎస్నుసాద్ ఆశయాలు కొనసాగిస్తాం

ఇందూర్, బతుకమ్మ:సమాజం కోసం, సోషలిస్టు సమాజంకోసం, నూతన ప్రజాస్వామిక విప్లవం కోసం పోరాడి ఈ దేశంలో గత 58 సంవత్సరాల కాలంలోవేలాదిమంది కమ్యూనిస్టు విప్లవకారులు అమరులయ్యారన్నారు వక్తలు. భారత కమ్యూనిస్టువిప్లవోద్యమంలో మరణించిన అమరుల ను స్మరిస్తూ సీపీఐ(ఎం.ఎల్) మాస్ లైన్ (ప్రజాపంథా)పార్టీ అర్బన్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని ఎన్.ఆర్ భవన్ లోఅమరవీరుల వర్ధంతి సభ నిర్వహించడం జరిగింది. ముందుగా జేసీ ఎస్ ప్రసాద్ చిత్రపటానికి పూలమాలలువేసి నివాళులు అర్పించడం జరిగింది.ఈ సందర్భంగా పార్టీ జిల్లా కార్యదర్శి వనమాలకృష్ణ మాట్లాడుతూ జీవితం ఎంతో విలువైనది, తమ జీవితాన్ని తన కోసం కాకుండా, కామ్రేడ్డేపులపల్లి వెంకటేశ్వరరావు, చంద్ర పుల్లారెడ్డి, తరిమెల నాగిరెడ్డి, కొల్లా వెంకయ్య, కానూ సన్యాల్, సత్యనారాయణ సింగ్, చారుమజుందార్, రాయల సుభాష్ చంద్రబోస్, పోట్ల రామనర్సయ్య, నీలం రామచంద్రయ్య, దివి కృష్ణ, చంద్రశేఖర్ ,నిజామాబాద్ జిల్లా నుండి కామ్రేడ్జేసిఎస్ ప్రసాద్, యాదగిరి, కిరణ్ కుమార్, ఎల్లన్న, సాయిలు తదితరులు పీడిత ప్రజల కోసం తమ



జీవితాలనుత్యాగం చేశారన్నారు. వీరందరికీ విప్లవ జోహార్లు అర్పిస్తున్న అన్నారు. మోదీ ప్రభుత్వం దేశ సంపదను, ప్రజల వనరులనుకార్పొరేట్ కంపెనీలకు కట్టబెడుతున్నదన్నారు. మతోన్మాదం, విద్వేష రాజకీయాలతో ప్రజల ఐక్యతను విచ్ఛిన్నంచేసిందన్నారు. మోదీ పాలనకు విసుగుచెంది దేశంలో యువత, ప్రజలు, ప్రజాస్వామ్యవాదులు ప్రశ్నించడం, వీధిలోకివచ్చి మోడీ ప్రభుత్వాన్ని నిలదీసే ప్రస్థానం ఆరంభమైందన్నారు ఇది దేశ ప్రజాస్వామ్యహక్కుల కోసం జరిగే పోరాటం అన్నారు. ఈ పోరాటాన్ని మరింత విస్తృతం చేయాలన్నారు. ఈకార్యక్రమంలో పార్టీ రాష్ట్ర నాయకులు ఎం.నరేందర్, నిజామాబాద్, బోధన్ డివిజన్ కార్యదర్శులు ఎం.వెంకన్న, డి.రాజేశ్వర్, నగర కార్యదర్శిఎం.సుధాకర్ పార్టీ జిల్లా నాయకులు కే.గంగాధర్, బి.మల్లేష్, డి.కిషన్, పీఓడబ్ల్యూ జిల్లా అధ్యక్ష కార్యదర్శులువి.గోదావరి, కే.సంధ్యారాణి, పిడిఎస్యూ జిల్లా ప్రధాన కార్యదర్శి అనిల్స్.ఎల్.సీ జిల్లా సహాయ కార్యదర్శి భాస్కర్ స్వామి వివిధ ప్రజా సంఘాల నాయకులు ఒడ్డన్న, లింగం, మోహన్, గంగాధర్, నాగమణి, అమూల్య, గీత, సృజన్, రమేష్, గురు, రామ నర్సయ్య, మానస, సుజాత తదితరులుపాల్గొన్నారు

ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అట్టహాసంగా ప్రెషర్స్ డే వేడుకలు

బిచ్కుంద, బతుకమ్మ: సీనియర్ విద్యార్థులు.. జూనియర్ విద్యార్థులనుఆహ్వానించే ఫ్రెషర్స్ డే వేడుకలు అట్టహాసంగా జరిగాయి. ఈ సందర్భంగా ఇంటర్మీడియట్విద్యార్థులు ఆటపాటలతో అలరించారు. బిచ్కుంద ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నిర్వహించిన ఫ్రెషర్స్ డే కార్యక్రమంలోముఖ్య అతిథిగా జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతారావు పాల్గొన్నారు. బుధవారంజరిగిన ఫ్రెషర్స్ డే లో పాల్గొన్న విద్యార్థులకు బ్యాగుల పంపిణీ చేసి, మంచి మార్కులు సాధించిన ప్రతిభావంతులైనవిద్యార్థులను శాలువాతో సత్కరించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.కష్టపడి చదువుకోవాలని, ఉన్నత లక్ష్యాల తో భవిష్యత్తును బంగారుభవిష్యత్తు గా తీర్చిదిద్దు కోవాలని విద్యార్థులకు సూచించారు.



మారుతున్న టెక్నాలజీఅనుగుణంగా సాంకేతిక పరిజ్ఞానాన్ని విద్యాభివృద్ధికి సద్వినియోగం చేసుకోవాలని కూడాసూచించారు. ఈ కార్యక్రమంలో కామారెడ్డి డీసీసీ అధ్యక్షులు



మల్లిఖార్జున్ ప్రజాప్రతినిధులు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యుత్సమస్యలపై ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డికి గ్రామస్థుల వినతి



అలూర్, బతుకమ్మ:ఆలూర్ మండలకేంద్రం లో నెలకొన్న విద్యుత్ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఆలూర్ గ్రామఅభివృద్ధి కమిటీ (వీడీసీ) అధ్యక్షుడు కళ్యాణ్ మోహన్ రెడ్డి, సర్పంచ్ ముక్కెరవిజయ్ బుధవారం ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డిని కలిసి వినతిప త్రం అందజేశారు. ఈ సందర్భంగా గ్రామంలో విద్యుత్ సరఫరా సమస్య లను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లగా, ఆయన వెంటనేస్పందించి సంబంధిత విద్యుత్ శాఖ అధికారులతో మాట్లాడి సమస్యలను పరిష్కరిం చాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వీడీసీ అధ్యక్షుడు కళ్లెం మోహన్ రెడ్డి, గ్రామ సర్పంచ్ముక్కెర విజయ్, వీడీసీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

లంచం తీసుకుంటూ ఏసీబీకి చిక్కిన ఎస్ఐ



అదిలాబాద్, బతుకమ్మ:శవాల మీద పేలాలు ఎరుకుంటారు అనేది సామేత. కానీనేటి రోజుల్లో అది నిజం అవుతుంది. ఓ మహిళ ఆత్మ హత్యకు ముందు మాట్లాడిన చివరి సెల్ ఫోన్ కాల్ నీదే. ఆమె ఆత్మహ త్యకు కారకుడివినీవే. లంచం ఇస్తావా లేదా కేసు పెట్టి జైలుకు పంపాలా అని బెదిరించి ఒక వ్యక్తినుంచి రూ. 40 వేలు లంచం తీసుకుంటుండగా ఎస్ఐని ఏసీబీ అధికారులు రెడ్ హ్యాండెడ్ గాపట్టుకున్నారు. బుధవారం ఆదిలాబాద్ జిల్లా బజార్ హత్నూర్ ఎస్ ఐ జి రమేష్ రూ. 40 వేలులంచం తీసుకుంటుండగా అవినీతి నిరోధక శాఖాధికారులు పట్టుకున్నారు. బజార్ హత్నూర్ పోలిస్ స్టేషన్ పరిధిలో ఇటీవల ఓ మహిళ ఆత్మహత్య చేసు కుంది. అమే చనిపోయే ముందు ఓ వ్యక్తితో చివరగా మాట్లాడింది. కేసు దర్యాప్తులోగుర్తించిన ఎస్ఐ రమేష్ సదరు వ్యక్తిని రూ. 50 వేల లంచం డిమాండ్ చేశారు. చివరకు 40వేలు ఇవ్వాలని కోరగా భాదితుడు ఎసిబిని ఆశ్రయించగా ఎస్ ఐ ని పట్టుకుని అరెస్టుచేశారు.

ప్రజా శ్రేయస్సే నా ధ్యేయం...

- తెలంగాణ రక్షణ సేన పార్టీ అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత...

- కాంగ్రెస్ పార్టీ నుండి టిఆర్ఎస్ లో చేరికలు...



రుద్రూర్, బతుకమ్మ : ప్రజా శ్రేయస్సే నా ధ్యేయం అని ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటు వారి సమస్యలను పరిష్కరిస్తానని తెలంగాణ రక్షణ సేన పార్టీ అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత అన్నారు. బాన్సువాడ నియోజకవర్గ టిఆర్ఎస్ పార్టీ ఇన్‌చార్జ్ షేక్ మతిన్ ఆధ్వర్యంలో రుద్రూర్ మండలంలోని సులేమాన్ నగర్ గ్రామానికి చెందిన సుమారు 30 మంది హైదారాబాద్‌లోని టిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో పార్టీ అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత సమక్షంలో కాంగ్రెస్ పార్టీ నుండి టిఆర్ఎస్ పార్టీలోకి చేరారు. పార్టీలో చేరిన వారికి కవిత పార్టీ కుండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా కల్వకుంట్ల కవిత మాట్లాడుతూ.. ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి, వారి సమస్యల పరిష్కారం కోసం పని చేయడమే తెలంగాణ రక్షణ సేన పార్టీ లక్ష్యమని అన్నారు. ప్రజలకు కావలసిన సంక్షేమ పథకాలను వారి వద్దకే తీసుకురావడం, యువతకు ఉపాధి అవకాశాలు, రైతులకు న్యాయం, మహిళల భద్రత, అణగారిన వర్గాల అభివృద్ధి కోసం పార్టీ నిరంతరం కృషి చేస్తుందని ఆమె తెలిపారు. రాబోయే రోజుల్లో తెలంగాణ రక్షణ సేన పార్టీ తెలంగాణ రాజకీయాల్లో ఒక బలమైన శక్తిగా మారుతోందని ఆశాభావం వ్యక్తం చేశారు. బాన్సువాడ నుండి ఒక్కసారిగా 30 మంది కార్యకర్తలు పార్టీలో చేరడం ఎంతో ఆనందంగా ఉందని, వారిని పార్టీలోకి తీసుకువచ్చిన ఇన్‌చార్జ్ షేక్ మతిన్ ను కవిత ప్రత్యేకంగా అభినందించారు. టిఆర్ఎస్ పార్టీలోకి చేరిన వారిలో షేక్ సోఫీ, షేక్ రియాజ్, షేక్ అలీమ్, షేక్ జావిద్, మౌలానా అనిల్, శ్యామ్ సుందర్, సమీర్, సైలాని తదితరులు ఉన్నారు. పార్టీ సిద్ధాంతాలకు, ప్రజా సేవా కార్యక్రమాలకు ఆకర్షితులై తాము పార్టీలో చేరినట్లు కొత్తగా చేరిన కార్యకర్తలు తెలిపారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందేలా చర్యలు...



స్మార్ట్రేషన్ కార్డులు పంపిణీ చేసిన తహసీల్దార్ రాజా నరేందర్ గౌడ్.
బాన్సువాడ,బతుకమ్మ : బాన్సువాడ మున్సిపాలిటీ పరిధిలోని 13వ వార్డులో వడ్రంగిసంఘం వద్ద స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. బుధవారంతహసీల్దార్ రాజా నరేందర్ గౌడ్, స్థానిక వార్డు కౌన్సిలర్లలేఖ్ లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులు అందజేశారు.ఈ సందర్భంగా తహసీల్దార్రాజా నరేందర్ గౌడ్ మాట్లాడుతూ.. ప్రభుత్వం అందిస్తున్న స్మార్ట్ రేషన్ కార్డులద్వారా ప్రజలకు రేషన్ సేవలు మరింత సులభతరం అవుతాయని తెలిపారు. అర్హులైన ప్రతిఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా చర్యలు తీసుకుంటున్నట్లుపేర్కొన్నారు.స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ తో రేషన్ సేవల్లో పారదర్శకతపెరుగుతుందని కో ఆప్షన్ సభ్యులు ఖామర్ గౌస్ అన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు దావుద్, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

డీసీఎంఎస్ ఇంచార్జి చైర్పర్సన్గా అదనపు కలెక్టర్ రాజాగౌడ్ బాధ్యతల స్వీకరణ



నిజామాబాద్ అర్బన్ , నవంబర్ : నిజామాబాద్ జిల్లా సహకార మార్కెటింగ్ సొసైటీ (డీసీఎంఎస్) ఇంచార్జి చైర్పర్సన్గా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) రాజాగౌడ్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా సంబంధిత అధికారులు, సిబ్బంది ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. డీసీఎంఎస్ కార్యకలాపాలను సమర్థవంతంగా నిర్వహిస్తూ, రైతులకు సహకార రంగం ద్వారా మెరుగైన సేవలు అందించేందుకు కృషి చేయాలని ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ వారికి సూచించారు.

తోర్తి గ్రామాన్ని సందర్శించిన సబ్ కలెక్టర్



ఏర్గట్ల,బతుకమ్మ: ఏర్గట్ల మండలంలోని తోర్తి గ్రామాన్ని బుధవారం రోజున ఆర్మూర్ సబ్ కలెక్టర్ అభిగ్యాన్ మాలవ్య సందర్శించారు.ఇట్టి సందర్భంలో సబ్ కలెక్టర్, గ్రామంలోని భూముల రిసర్వే పనులు పర్యవేక్షించి,భూములరిసర్వే పనులు త్వరగా, వేగముగా పనులు చేయవలసిందిగా సర్వే అధికారులను ఆదేశించారు.ఆయన వెంట ఏర్గట్ల మండల తాసిల్దార్ మల్లయ్య,తోర్తి గ్రామపంచాయతీ కార్యదర్శి రాహుల్,మండల సర్వేయర్ అజయ్ కుమార్,గ్రామ పాలనాధికారి భూమన్న, గ్రామ రైతులు,ప్రజలు పాల్గొన్నారు.

ద్విచక్ర వాహనాన్ని ఢీకొన్న ఇసుక ట్రాక్టర్...

– మహిళకు తీవ్ర గాయాలు...



రుద్రూర్, బతుకమ్మ న్యూస్ : ద్విచక్ర వాహనం ఇసుక ట్రాక్టర్ ఢీకొన్న ప్రమాదంలో ఓ మహిళకు తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. రుద్రూర్ నుండి బోధన్ వైపు వెళ్లే రహదారి వద్ద బివిఎస్ఎన్ఎల్ టవర్ సమీపంలో ఓ ఇసుక ట్రాక్టర్ అతి వేగంతో వచ్చి వర్ని మండలం శ్రీనగర్ వైపు వెళ్తున్న ఎక్స్ ఎల్ ద్విచక్ర వాహనాన్ని ఢీ కొనడంతో ద్విచక్ర వాహనం పై ఉన్న ఓ మహిళకు తీవ్ర గాయాలయ్యాయి. అనంతరం స్థానికులు అంబులెన్సుకు సమాచారం ఇవ్వగా, అంబులెన్సు తొందరగా రాకపోవడంతో మహిళను ఆటోలలో చికిత్స నిమిత్తం వర్ని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు స్థానికులు తెలిపారు. ఇసుక ట్రాక్టర్లు అతివేగంగా నడపడం వలన చాలా ప్రమాదాలు సంభవిస్తున్నాయని పేర్కొన్నారు.

కళలకు నిలయం ఇందూరు

జిల్లా స్థాయి యువజనోత్సవంలో ఎమ్మెల్యే ధన్ పాల్...

నిజామాబాద్ సిటీ, బతుకమ్మ : కళలకు, క్రీడలకు నిలయంగా ఇందూరు నిలుస్తోందని అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ తెలిపారు. మేరా యువ భారత్ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి యువజనోత్సవాల ముగింపు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం యువతను అనేక రకాలుగా ప్రోత్సహిస్తోందన్నారు. ప్రధానంగా " మై భారత్ " పేరుతో యువతలో నాయకత్వ లక్షణాలు, సామాజిక సేవాభావం పెంపొందించేలా తీర్చిదిద్దుతుందన్నారు. యువతలో విద్యా, నైపుణ్యం, క్రీడా స్ఫూర్తి, సామాజిక బాధ్యత, దేశభక్తి వంటి లక్షణాలు ఉండాలన్నారు. ఇటువంటి పోటీల ద్వారా ఈ లక్షణాలు అలవడుతాయన్నారు. క్రీడాకారులకు యువ కళాకారులకు తన వంతు సహాయం తన ట్రస్టు ద్వారా ఎల్లప్పుడూ ఉంటుందన్నారు. ఇందూరులో



పెండింగ్లో ఉన్న కళాభారతి, క్రీడా స్టేడియాలను పూర్తి చేయడమే తన లక్ష్యమన్నారు. ఇప్పటికే అనేకసార్లు రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లినట్లు గుర్తు చేశారు. అలాగే జిల్లా స్థాయిలో గెలుపొందిన వారు రాష్ట్ర, జాతీయ స్థాయిలో రాణించి ఇందూరు పేరును నిలబెట్టాలన్నారు. అలాగే యువత డ్రగ్స్ కి, మత్తు పదార్థాలకు దూరంగా ఉంటూ కళల్లో రాణించాలన్నారు.



అనంతరం ఆయా అంశాల్లో గెలుపొందిన యువతీ యువకులకు బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో జిల్లా యువజన అధికారి రమేష్, జిల్లా క్రీడల అభివృద్ధి అధికారి పవన్ కుమార్, తెలంగాణ విశ్వ విద్యాలయం ప్రొఫెసర్ అపర్ణ, బాలభవన్ సూపరింటెండ్ ఉమాబాల, న్యాయ నిర్ణేతలు పుష్ప, శ్వేతా రెడ్డి, సిర్ప లింగం, కోకిల నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

డంపింగ్ యార్డును సందర్శించిన కలెక్టర్

బయో మైనింగ్ ను వేగవంతం చేయాలని ఆదేశం

రోడ్లపై పశువులను వదిలితే.. కేసులు పెట్టండి

నిజామాబాద్ సిటీ, బతుకమ్మ : ఇంటింటికి తిరుగుతూ చెత్తను సేకరించే ప్రక్రియను పకడ్బందీగా పర్యవేక్షణ జరపాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి సూచించారు. నాగారం శివారులోని డంపింగ్ యార్డును కలెక్టర్ బుధవారం సందర్శించారు. నగర పాలక సంస్థ పరిధిలో రోజువారీగా ఇంటింటికి తిరిగి సేకరించే చెత్తను డంపింగ్ యార్డు వద్ద నిలువ చేస్తున్న తీరును క్షేత్రస్థాయిలో పరిశీలించారు. చెత్తను ఆయా విభాగాల వారీగా వేరు చేస్తూ, ఎరువులు, ఇతర అవసరాల వినియోగం కోసం యంత్రాల సహాయంతో శుద్ధి చేస్తున్న విధానాన్ని పరిశీలించి, వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రతిరోజు సగటున ఎంత పరిమాణంలో చెత్తను శుద్ధి చేస్తున్నారు, ఎరువును ఎవరికి అందజేస్తున్నారు తదితర వివరాలను ఆరా తీశారు. ప్రతి రోజు సగటున 600 మెట్రిక్ టన్నుల చెత్తను బయో మైనింగ్ జరుపుతుండగా, దానిని వెయ్యి మెట్రిక్ టన్నులకు పెంచాలని కలెక్టర్ సూచించారు. డంపింగ్ యార్డు ప్రాంతంలో ఖాళీ స్థలాల



ను గుర్తించి విరివిగా మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని, పచ్చదనం పెంపొందించాలని అన్నారు. డంపింగ్ యార్డు ప్రాంతం అంతా కవర్ అయ్యేలా సోలార్ ప్యానెల్స్ తో పని చేసే సీ.సీ కెమెరాలను ఏర్పాటు చేయాలని, వ్యర్థాల శుద్ధి ప్రక్రియను నిశితంగా పర్యవేక్షణ జరపాలని ఆదేశించారు. డంపింగ్ యార్డు ప్రదేశంలోని రోడ్డుకు ఆనుకుని ఇరువైపులా వ్యర్థాలను పోగు చేయకుండా దూరంగా తరలించాలని అన్నారు.

రోడ్లపై పశువులను వదిలితే కేసులు నమోదు చేయండి

రోడ్లపై ఎక్కడబడితే అక్కడ పశువులు సంచరించకుండా తక్షణ చర్యలు చేపట్టాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆదేశించారు. డంపింగ్ యార్డు ప్రాంతంతో పాటు నగరంలోని ప్రధాన రహదారులపై ఆవులు, ఇతర పశువులు ఎక్కడబడితే అక్కడ సంచరిస్తుండడం గమనించిన కలెక్టర్ అధికారులకు తక్షణ ఆదేశాలు జారీ చేశారు. రోడ్లపై పశువుల సంచారం వల్ల వాహన చోదకులు ప్రమాదాలబారిన పడే అవకాశం ఉందన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకొని పశువులు రోడ్లపై సంచరించకుండా తగిన చర్యలు తీసుకోవాలని అన్నారు. రోడ్లపై పశువులను వదిలితే కేసులు నమోదు చేయాలని, జరిమానాలు విధించాలని ఆదేశించారు. కలెక్టర్ వెంట నగరపాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్, ఇతర అధికారులు ఉన్నారు.



బీజేపీ నాయకుడి దంపతులపై దాడి..

బాధితులను పరామర్శించిన డాక్టర్ ఏలేటి మల్లికార్జున్ రెడ్డి.. ఆర్మూర్ ఏసీపీకి ఫిర్యాదు..

కమ్మర్పల్లి,బతుకమ్మ :మండలంలోని ఇనాయత్నగర్ గ్రామానికి చెందిన బీజేపీ కమ్మర్పల్లి మండల ఉపాధ్యక్షుడు రవి, ఆయన భార్యపై అదే గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకుడు తీవ్రంగా దాడికి పాల్పడ్డాడని ఆరోపణలు రావడంతో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, బాల్కొండ నియోజకవర్గ ఇన్ఛార్జీ డాక్టర్ ఏలేటి మల్లికార్జున్ రెడ్డి బాధిత దంపతులను పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.అనంతరం ఆర్మూర్ ఏసీపీ ని కలిసి ఘటనపై ఫిర్యాదు చేశారు. దాడికి పాల్పడిన వ్యక్తిపై చట్టప్రకారం వెంటనే చర్యలు తీసుకోవాలని బాధితులకు న్యాయం చేయాలని కోరారు. ఈ సందర్భంగా మల్లికార్జున్ రెడ్డి మాట్లాడుతూ..బీజేపీ కార్యకర్తలపై దాడులను సహించేది లేదన్నారు.కార్యకర్తలకు పార్టీ ఎల్లప్పుడూ అండగా



ఉంటుందని, ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా పోలీసులు చర్యలు తీసుకోవాలని కోరారు.కార్యక్రమంలో కమ్మర్పల్లి మండల అధ్యక్షులు బద్దం రమేష్ రెడ్డి, మోర్తాడ్ మండల



అధ్యక్షులు శివానంద రెడ్డి, మాజీ జిల్లా ప్రధాన కార్యదర్శి జీవీ నరసింహారెడ్డి, చింత ప్రవీణ్,పలువురు బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

పేకాట స్థావరం పై పోలీసుల దాడి...

– ఐదుగురు పేకాటరాయుళ్ల అరెస్ట్...

రుద్రూర్, బతుకమ్మ న్యూస్ : రుద్రూర్ మండలంలోని చిక్కడపల్లి గ్రామ శివారులో పేకాట ఆడుతున్నారనే సమాచారం మేరకు రుద్రూర్ ఎస్సై ఎల్. రామ్ తన సిబ్బందితో బుధవారం సాయంత్రం పేకాట స్థావరంపై దాడి నిర్వహించారు. పేకాట ఆడుతున్న ఐదుగురిని అదుపులోకి తీసుకొని వారి వద్ద నుండి రూ.10,410 నగదు, 52 పేక ముక్కలు, 5 మొబైల్ ఫోన్లు, 5 ద్విచక్ర వాహనాలు స్వాధీనం చేసుకొని వారిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు. పేకాట ఆడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.



ఉపాధిహామీ కూలీలకు పని ప్రదేశంలో సౌకర్యాలు కల్పించాలి...

– ఎంపీడీఓ శ్రీనివాస్ రెడ్డి ...

రుద్రూర్, బతుకమ్మ న్యూస్ : ఉపాధిహామీ కూలీలకు పని ప్రదేశంలో ఇబ్బందులు కలుగకుండా తగిన సౌకర్యాలు కల్పించాలని ఎంపీడీవో శ్రీనివాస్ రెడ్డి అన్నారు. రుద్రూర్ మండలంలోని చిక్కడపల్లి గ్రామంలో జరుగుతున్న ఉపాధి హామీ పనులను బుధవారం రుద్రూర్ ఎంపీడీఓ శ్రీనివాస్ రెడ్డి పరిశీలించారు. పనులు జరుగుతున్న స్థలానికి చేరుకుని, పనుల ప్రగతి, నాణ్యతను ఆయన స్వయంగా పరిశీలించారు. కూలీల హాజరు వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కూలీలతో మాట్లాడుతూ.. కొలతలకు సరిపోను పూడికలు తీయాలని, పని ప్రదేశంలో సమస్యలు అడిగి తెలుసుకున్నారు. పనులు నాణ్యతతో సకాలంలో పూర్తి చేయాలని సిబ్బందికి సూచించారు. కూలీలకు కూలీ డబ్బులు సకాలంలో అందేలా చూడాలని, పని ప్రదేశంలో తాగునీరు, నీడ వసతి కల్పించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మచ్చారి రమేష్, ఏపీవో రాజేశ్వర్, ఫీల్డ్ అసిస్టెంట్ అమ్మోళ్ల సాయిలు ఉపాధి హామీ కూలీలు పాల్గొన్నారు.



గుండె నెమ్లిలో ముదిరాజ్ కమ్యూనిటీ హాల్‌కు శంఖుస్థాపన



బతుకమ్మ:బిచ్కుంద. కామారెడ్డి జిల్లా బిచ్కుంద మండలం గుండె నెమ్లి గ్రామంలో ముదిరాజ్ సంఘం కమ్యూనిటీ భవన నిర్మాణానికి శంఖుస్థాపన జరిగింది.జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావు ముఖ్య అతిథిగా హాజరై



శంఖుస్థాపన చేశారు. ఈ సందర్భంగా కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి రూ. 8 లక్షల నిధులు మంజూరు చేస్తున్నట్లు ఆయన ప్రకటించారు.కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం అధ్యక్షులు గొడుగు భీమయ్య, ఉపాధ్యక్షులు నేరడి



విట్టల్, క్యాషియర్ నరసింహులు, సలహాదారులు హన్మండ్లు, కార్యదర్శి ప్రహ్లాద్, గుండప్ప, లొంగదం సాయిలు, కస్ప సాయిలు, నాయకులు, ముదిరాజ్ సంఘం సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

ఈ-హెచ్ఆర్ఎంఎస్, ఈ-శాంక్షన్స్, వామిస్‌పై అధికారులకు శిక్షణ



నిజామాబాద్ సిటీ , బతుకమ్మ : జిల్లా పాలనాధికారి ఆదేశాల మేరకు ఈ-హెచ్ఆర్ఎం ఎస్ , ఈ-శాంక్షన్స్, వామిస్ వర్క్ అకౌంట్స్ అంశాలపై జిల్లా స్థాయి అధికారులకు బుధవారం శిక్షణ కార్యక్రమం నిర్వహించారు.నిజామాబాద్ సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం (ఐడీఓసీ) సమావేశ మందిరంలో జిల్లా ట్రెజరీ అధికారి కే.దశరథ్ ఆధ్వర్యంలో ఈ శిక్షణ కార్యక్రమం జరుగగా, అదనపు కలెక్టర్ రాజాగౌడ్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఇందులో భాగంగా ఈ-హెచ్ఆర్ఎం ఎస్ ద్వారా ఉద్యోగుల మానవ వనరుల నిర్వహణ, ఈ-శాంక్షన్స్ ద్వారా ప్రభుత్వ నిధుల మంజూరు ప్రక్రియ, వామిస్ ద్వారా పనులకు సంబంధించిన ఆర్థిక, అకౌంట్స్ నిర్వహణ విధానాలపై సంబంధిత అధికారులకు అవగాహన కల్పించారు. ఆయా ఆన్‌లైన్ వ్యవస్థల వినియోగం, వాటి ద్వారా చేపట్టాల్సిన విధివిధానా లు, ప్రభుత్వ మార్గదర్శకాల అమలుపై వివరించారు.జిల్లాలోని అన్ని శాఖల జిల్లా అధికారులు (హెచ్ఓడీలు), డ్రాయింగ్ అండ్ డిస్బర్సింగ్ అధికారులు (డీడీఓలు) ఈ శిక్షణ కార్యక్రమానికి హాజరయ్యారు. ప్రభుత్వ ఆదేశాల ప్రకారం సంబంధిత ఆన్‌లైన్ వ్యవస్థలను సమర్థవంతం గా వినియోగిస్తూ, విధుల్లో పారదర్శకత, జవాబుదారీ తనం పెంపొందించాలని అదనపు కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో ఏ.పీ.ఏ.ఓ దేవీసింగ్ తదితరులు పాల్గొన్నారు.

భూంపల్లి గ్రామశివారులో
పేకాట రాయుళ్ల అరెస్ట్



సదాశివ నగర్, బతుకమ్మ: కామారెడ్డిజిల్లా సదాశివనగర్ మండలం భూంపల్లి గ్రా మంశివారులో జూదం ఆడు తున్నారనే విశ్వసనీయ సమా చారం మేరకు పోలీసులు ప్రత్యేకంగా దాడినిర్వహిం చారు. మంగళవారం రాత్రి ఎస్ఐ పుష్పరాజ్ ఆధ్వర్యంలో దాడి చేసి 8 మంది వ్యక్తుల ను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద రూ.13,390, 8 సెల్ ఫోన్ లు, 6 బైకులుస్వాధీనం చేసుకున్నారు.జూదం, పేకాట వంటి చట్టవిరుద్ధ కార్యకలాపాలకు పాల్పడేవారిపై పోలీసు శాఖ కఠిన చర్యలు తీసుకుంటుందని ఈ సందర్భంగా ఎస్సై హెచ్చరిం చారు. ప్రజలుఇలాంటి చట్టవిరుద్ధ కార్యకలాపాలకు దూరంగా ఉండాలని, జూదానికి బానిసై జీవితాలను నాశనం చేసుకోవద్దని కుటుంబాలు రోడ్డున పడనియొద్ద ని సూచించారు.. తమ పరిసరాల్లోఇటువంటి కార్యకలాపాలు జరుగుతున్నట్లు తెలిస్తే వెంటనే పోలీసులకు సమాచారంఅందించాలని సదాశివనగర్ ఎస్సై పుష్పరాజ్ తెలిపారు

నేడు నగరంలో
నీటి సరఫరా నిలిపివేత

పైపులైన్ మరమ్మతుల తో నీటి సరఫరాకు అంతరాయం



నిజామాబాద్ సిటీ, బతుకమ్మ: అలీ సాగర్ ఫీడర్ పైపులైన్‌కు సం బంధించి రైల్వే కమాన్ వద్ద 500 ఎంఎం డయా ఎంఎస్ పైపులైన్ మరమ్మతు పనులు చేపడుతున్న నేపథ్యంలో గురువారం నగరంలోని పలు ప్రాంతాల్లో నీటి సరఫరాకు అంతరాయం కలుగుతుంది నగర ప్రజలు సహకరిం చాలని నిజామాబాద్ నగరపాలక సంస్థ కమీషనర్ దిలీప్ కుమార్ కోరారు. పైప్ లైన్ కు మరమ్మతులు పనుల కారణంగా ఈ నెల 5న నగరంలోని నాందేవాడ, హమల్వాడి, సుభాష్‌నగర్, ఆదర్శనగర్, గౌతమ్‌నగర్, దుబ్బ, ఖలీల్ వాడి, ఎల్లమ్మగుట్ట, కంటేశ్వర్, చంద్రశేఖర్ కాలనీ, గంగాస్థాన్, ఇస్లాంపుర కాలనీ, అశోక్‌నగర్, వినాయకనగర్ ప్రాంతాల్లో నీటి సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని తెలిపారు. పైపులైన్ మరమ్మతు పనులకు నగర ప్రజలు సహకరించాలని కోరారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి



నందిపేట్ బతుకమ్మ.ద్విచక్ర వాహనం అదుపుతప్పి తీవ్రంగా గాయపడిన యువకుడు అక్కడికక్కడే మృతి చెందిన సంఘటన మంగళవారం నందిపేట్ మండల పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది పోలీసుల కథనం మేరకు ఆలూరు మండలం కల్లెడ గ్రామానికి చెందిన సాగర్ల చేతన్ (31)మంగళవారం రాత్రి వెల్మల్ గ్రామంలో ఉన్నఅతని స్నేహితుడి వినోద్ కలిసి తిరిగి కల్లెడ వెళు ్తండగా వెల్మల్ గ్రామ శివారు లో పల్సర్ బైక్ అదుపు తప్పి కింద పడిపోయి తలకు బలమైన గాయం అవగ అక్కడికక్కడే మృతి చెందినట్లు మృతుడి తల్లి లావణ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని ప్రమాద స్థలాన్ని పరిశీలించి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం నిజామాబాదు తరలించి దర్యాప్తు ప్రారంభించినట్లు ఎస్సై వినయ్ పేర్కొన్నారు



భీమ్‌గల్ ఎస్‌హెచ్ఓగా చిరంజీవి



భీమ్ గల్, బతుకమ్మ భీమ్ గల్ పోలీస్ స్టేషన్ నూతన స్టేషన్ హౌస్ ఆఫీసర్ గా చిరంజీవి ఉద్యోగ భాద్యతను బుధవారం స్వీకరించారు. గతంలో సందిపేట్ లో ఎస్ హెచ్ ఓగా పని చేసి చిరంజీవి వీఆర్ కు బదిలీ అయ్యి, వీఆర్ నుండి భీమ్ గల్ కు బదిలీపై వచ్చారు. గత పది నెలల నుండి ఎస్ హెచ్ ఓగా ఇదివరకు పని చేసి తిరుపతిని వీఆర్ కు బదిలీ చేశారు.ఈ సందర్భంగా నూతన ఎస్సై మాట్లాడుతూ చట్ట వ్యతిరేక కార్యకలాపాలపై కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు. శాంతిభద్రతల పరిరక్షణకు ప్రత్యేక ప్రాధాన్యతనిస్తామన్నారు. ఎల్లవేళల ప్రజలకు సేవలను అందుబాటులో ఉంచుతామని ఎస్సై తెలిపారు.

భీమ్ గల్ హైస్కూల్ ను విజిట్ చేసిన
జిల్లా విద్యా విషయ తనిఖీ బృందం



భీమ్ గల్, బతుకమ్మ జిల్లా విద్యా విషయ తనిఖీ ఆర్యూర్ డివిజన్ బృందం బుధవారం భీమ్ గల్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలను సందర్శించారు . ఈ సందర్భంగా ఉపాధ్యాయుల బోధనను, పాఠశాల లోని మౌలిక సదుపాయాలను, మధ్యాహ్న భోజనం ను పరిశీలించి తగు సూచనలను చేశారు. అనంతరం సమీక్ష సమావేశం ఏర్పాటు చేసిన బృందం ఉపాధ్యాయులకు బోధనా సామర్థ్యాలు మెరుగు పర్చుకునేందుకు పలు మేళు కువలను తెలియజేశారు .అనంతరం పాఠశాల ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు గంగాధర్ మాట్లాడుతూ పాఠశాలలో గల ఉపాధ్యాయుల కోరతను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్ళాల్సిందిగా ప్యానెల్ బృందం ను కోరారు .ప్యానెల్ బృంద సభ్యులు రాచర్ల గంగాధర్‌మాట్లాడుతూ తాను చదువుకున్న పాఠశాలకు తనిఖీ చేయ అధికారిగా రావడం తనకు చాలా ఆనందంగా ఉందన్నారు. తనకు బాల్యంలో విద్యను అందించిన గుణేశ్వర్ సార్ ను శాలువతో సత్కరించారు..ఈ కార్యక్రమంలో ప్యానెల్ బృంద డెప్యూటీ నోడల్ అధికారి చిన్నయ్య , ప్యానెల్ బృంద సభ్యులు విశ్వనాథ్, గంగా మోహన్, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కండక్టర్ ప్రవళిక ఆత్మకు శాంతి చేకూరాలని కొవ్వొత్తుల ర్యాలీ



నందిపేట్ బతుకమ్మ.మృత్యువు తో పోరాడి తనువు చలించిన కండక్టర్ ప్రవళిక ఆత్మ శాంతి చేకూరాలని నిజామాబాదు 1డిపోకు చెందిన ఆర్టీసీయూనియన్ నాయకులు నర్సయ్య, జి ఎస్ రెడ్డి, సురేందర్.మాక్లూర్ శేఖర్,ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు ప్రవళిక ను ఉద్దేశిస్తూ మాట్లాడుతూ వారి ఆత్మకు శాంతి చేకూరాలని అలాగే ఆర్టీసీ ఉద్యోగుల పట్ల జరుగుతున్న దాడులని నివారించేందుకు వారికి కఠిన శిక్ష లు పడే దిశ గా ఆర్టీసీ యాజమాన్యం చర్యలు చేపట్టాలని కోరారు ప్రవళిక కు జరిగిన అన్యాయం మరి ఏ ఒక్క సిబ్బందికి జరగకుండా ఉండెందుకు కఠిన శిక్ష లు విధించాలి అని కోరారు అలాగే బస్సు లలో ప్రయాణించే ప్రజలు ఆర్టీసీ సిబ్బందితో ప్రేమ పూర్వకంగా నడుచుకుంటూ వారికి తగిన మర్యాదను వారికిఇస్తూ వారికీ సహకరించాలని కోరారు ఈ కార్యక్రమం లొ ఆర్టీసీ యూనియన్ నాయకులు కండక్టర్లు డ్రైవర్లు డిపో సిబ్బంది పాల్గొన్నారు

ఏటీఎంలో దొంగ నోట్లు ప్రత్యేక్షం



భీమ్ గల్, బతుకమ్మ :మండల కేంద్రంలోని ముచ్కూర్ చౌరస్తా వద్ద గల ఇండియన్. 1 ఏటీ ఎంలో బుధవారం దొంగ నోట్లు ప్రత్యేక్షమాయ్యాయి. మండలంలోని బడా భీమ్ గల్ కు చెందిన ధరణి తన అవసరం నిమిత్తం ఇండియన్. 1 ఏటీఎం నుండి ఉదయం 10 గంటల సమయంలో రూ. 24 వేల నగదును డ్రా చేసింది. ఆ డ్రా చేసిన నగదులో రూ. 500 నోటు నకిలీ నోటు వచ్చిందని భాధితురాలు తెలిపారు.ఈ ఏటీఎం నిర్వాహకులపై కఠిన చర్యలు తీసుకోవాలని భాధితురాలు.



అంతర్రాష్ట్ర దొంగల ముఠా అరెస్ట్



నెల రోజుల్లో దొంగల ముఠాను పట్టుకున్న పోలీసులు



నిజామాబాద్ క్రైం, బతుకమ్మ: నిజామాబాద్ జిల్లా నవీపేట్ పోలీస్ స్టేషన్ పరిధిలో గత నెల 4నమధ్యాహ్నం మహమ్మద్ నవిదుద్దీన్ అనే వ్యక్తిఇంట్లో జరిగిన చోరీ కేసును నేలరోజులకే చేదించడంతో అంతరాష్ట్ర దొంగల ముఠా గుట్టునురట్టు చేసినట్లు నిజామాబాద్ పోలీస్ కమిషనర్ సాయి చైతన్య తెలిపారు. బుధవారం పోలీస్ కమిషనరాల్యాలయంలో సీపీ మాట్లాడుతూ.. నవీపేట్ పిఎస్ పరిధిలోని నవిదుద్దిన్ అనే హోటల్వ్యాపారి తన ఇంటికి తాళం వేసి వెళ్లగా సాయంత్రం వచ్చి చూసేసరికి ఇంటి తాళంపగులగొట్టి ఇంట్లో బీరువా లో ఉన్నటువంటి బంగారు వెండి నగదును ఎవరో గుర్తు తెలియనిదొంగలు దొంగలించారు అని ఫిర్యాదు చేశారనితెలిపారు.ఈ మేరకు నవిపేట్ ఎస్ఐ శ్రీకాంత్ కేసు నమోదు చేసి విచారించగా.. చోరీకిపాల్పడింది మహరాష్ట్రలోని బుల్దాన జిల్లా చెందినటువంటి సయ్యద్ షకీల్, ఇతరులు అని గుర్తించడం జరిగిందన్నారు. నిందితులను పట్టుకొనుటకు రెండు బృందాలుగా ఏర్పడివారిని పట్టుకొనుటకు ప్రయత్నిస్తుండగా ... బుధవారం నిజామాబాద్ వైపు కారులో వస్తున్నారు అని నమ్మదగిన సమాచారంమేరకు వారిని నవీపేట్ ఏరియా లో మహారాష్ట్రలోని బుల్దాన జిల్లా జవహర్ నగర్ కు చెందిన సయ్యద్ షకీల్, షేక్ అహ్మద్ అలియాస్ రాజు, షేక్ ఇమ్రాన్ లను పట్టుకున్నట్లు తెలిపారు. వీరుముఠాగా ఏర్పడి పగటి పూట తాళం వేసిన ఇళ్లేటార్గెట్ చేసి వరుస దొంగతనాలకు పాల్పడినట్లు, ముగ్గురి వద్ద బంగారు, వేండి నగలతో పాటునగదును స్వాధినం చేసుకున్నారు. దొంగతనాలకు ఉపయోగించిన మారుతి హోండా సిటీ కారు ,మూడువివిధ సైజులో ఉన్న ఇనుప రాడ్లు స్వాధీనంచేసుకున్నట్లు పేర్కొన్నారు. ముగ్గురిపై నిజామాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని నవిపేట్,డిచ్ పల్లి, నిజామాబాద్ 4 వ టౌన్ పరిధిలో నాలుగు చోరి కేసులు, కామారెడ్డి జిల్లాబిక్కనూర్, నిర్మల్ జిల్లా బాసర, ముదోల్ పోలీస్ స్టేషన్ ల పరిధిలో, కరీం నగర్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని చొప్పదండి,యాదాద్రి భువనగిరి జిల్లా అలేరు పిఎస్ పరిధిలో పట్టపగలు జరిగిన చోరి కేసులు కోలిక్కి వచ్చాయి అని సిపి సాయి చైతన్యతెలిపారు. ఇట్టి కేసు చేధన కు నిజామాబాద్ ఎసిపి బి. ప్రకాష్ యాదవ్ ఆధ్వర్యంలో తీంలుగాఏర్పడి నార్త్ రూరల్ సర్కిల్ సి ఐ సి.హెచ్.శ్రీనివాస్ , నవిపేట్ ఎస్ ఐ కే.శ్రీకాంత్,సిసిఎస్ ఎసిపి పి.శ్రీశైలం , సిఐ అజయ్ కుమార్, పి సి వసీం స్వామి గౌడ్,కానిస్టేబుల్ రాజారెడ్డి,రాకేష్, నీలేష్, సందీప్, సంగేష్, సిడిఆర్ సెల్ టీం సాగర్, శ్రీనివాస్, నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి. సాయి చైతన్య అభినందించారు.

మెరుగైన రవాణా కోసమే సీసీ రోడ్డు నిర్మాణం

సర్పంచ్ దుమాల మమత రాజు



భీమ్‌గల్, బతుకమ్మ :గ్రామంలో మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యతనిస్తూ ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాలు అందించడమే లక్ష్యంగా సీసీ రోడ్డు నిర్మాణ పనులు చేపట్టినట్లు చేంగల్ గ్రామ సర్పంచ్ దుమాల మమత రాజు తెలిపారు. మండలంలోని చేంగల్ గ్రామంలో ప్రజా ప్రభుత్వ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నాయకత్వంలో, బాల్కొండ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి ముత్యాల సునీల్ కుమార్ చొరవతో సీసీ రోడ్డు నిర్మాణ పనులు చేపట్టినట్లు ఆమె పేర్కొన్నారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ,గ్రామ అభివృద్ధికి అవసరమైన మౌలిక వసతుల కల్పనకు ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని తెలిపారు. ప్రజలు నిత్యం రాకపోకలు సాగించే రహదారులు మెరుగుపడితే గ్రామస్థులకు ఎంతో ప్రయోజనం కలుగుతుందని అన్నారు. వర్షాకాలంలో రోడ్లపై ఏదురయ్యే ఇబ్బందులను తగ్గించడంతో పాటు ప్రజలకు సౌకర్యవంతమైన ప్రయాణం అందించేందుకు సీసీ రోడ్ల నిర్మాణం చేపడుతున్నామని వివరించారు. గ్రామ ప్రజల అవసరాలను గుర్తించి దశలవారీగా అభివృద్ధి పనులు చేపడుతూ చేంగల్ గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తామని ఆమె తెలిపారు. గ్రామ అభివృద్ధికి సహకరిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, బాల్కొండ నియోజకవర్గ ఇన్‌చార్జి ముత్యాల సునీల్ కుమార్‌కు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ డైరెక్టర్ నరసాపురం జీవన్, గ్రామ శాఖ అధ్యక్షుడు ఆర్మూర్ రవి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నూతుల రమేష్, అడప రాజేశ్వర్, నూతుల వసంత్ రెడ్డి, గిర్ని నర్సారెడ్డి, శోభన్ గౌడ్, తూర్పు శ్రీధర్, బాబా గౌడ్,చెవ్వ ప్రశాంత్, ప్రశాంత్ గౌడ్, ఆనంద్ గౌడ్‌తో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

వీడీసీలకు న్యాయస్థానం షాక్..

కులం పేరిటదూషించిన అవమానించి ఐదుగురికి ఐదేళ్ల కఠిన కారాగార శిక్ష . . .

రెండు నేరాలలో దూస్ గామ్ గ్రామ మాజీ సర్పంచ్ తోపాటు వీడీసీ సభ్యుల కు జైలు. . .

ఉమ్మడి జిల్లా ఎస్సీ ఎస్టీ కోర్టు స్పెషల్సెషన్స్ జడ్జి సుగాలి నారాయణ తీర్పు

నిజామాబాద్డిగల్, బతుకమ్మ నిజామాబాద్ జిల్లాలో అరాచక పాలన చేస్తు,చట్టాన్ని ఖాతరు చేయని గ్రామ అభివృద్ధి కమిటీ కు నిజామాబాద్ ఉమ్మడి జిల్లా ఎస్సీఎస్టీ కోర్టు స్పెషల్ సెషన్స్ జడ్జీ జైలు శిక్ష విధిస్తూ సంచలన తీర్పు చెప్పారు.డప్పులుకొట్టడం జీవనోపాధిగా ఉన్న కులస్తులు వారు, అడపాదడపా అప్పుడప్పుడు కూలీ పని చేసుకుని కడుపునింపుకునే దళితులు వారు.నిజామాబాద్ జిల్లాలో ముఖ్యంగా ఆర్మూర్, నిజామాబాద్రెవిన్యూ డివిజన్ లో గ్రామ అభివృద్ధి కమిటీ లదే రాజ్యం. గ్రామంలో అన్ని వారే వారిమాటకు, తీర్మానాలకు తిరుగే ఉండదు. ఆఖరికి రాష్ట్ర హైకోర్టు విడిసీలవీ చట్టవిరుద్ద చర్యలు వద్దని చెప్పిన, జిల్లా ప్రధానన్యాయమూర్తి, జిల్లా న్యాయసేవా అధికార సంస్థ చైర్ పర్సన్ జీవిఎన్ భారత లక్ష్మి గ్రామాల్లోన్యాయ విజ్ఞాన సదస్సు ఏర్పాటు చేసి విడిసి లు చట్ట ప్రకారం నడుచుకోవాలి హితబోధచేసిన పెడచెవిన పెట్టి మేము చెప్పింది చట్టం మా విడిసి ల తీర్మానాలు శాసనాలుఅన్న తీరుగా వారి వ్యవహార శైలి ఉన్నది. నిజమైన చట్టం జూలు విదిలిస్తే అందరు కలిసిజైలుపాలు కావడం. కోర్టు తీర్పు మిగతా విడిసీ లకు కనువిప్పు కానుంది...నిజామాబాద్జిల్లా డిచ్ పల్లి మండలం దూస్ గామ్ గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు మంద లక్ష్మణ్ ,మందమోహన్ ,మంద రాజయ్య,శివాయోళ్ల శివారెడ్డి,శివాయోళ్ల గంగారెడ్డి లకు రెండు నేరాలలో ఐదు సంవత్సరాల చొప్పున కఠిన కారాగార శిక్షలు పదివేలు చొప్పునజరిమానా విధిస్తూ నిజామాబాద్ ఉమ్మడి జిల్లా షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగలపై జరిగిన అత్యాచారాల విచారణ న్యాయస్థానం స్పెషల్ సెషన్స్ జడ్జి సుగాలి నారాయణబుధవారం తీర్పు చెప్పారని స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ దయాకర్ గౌడ్ తెలిపారు.పీ పి తెలిపిన వివరాలు. నిజామాబాద్ డివిజన్ అసిస్టెంట్ పోలీస్ కమిషనర్ ఎ.వెంకటేశ్వర్ 2021సెప్టెంబర్ 24 న కోర్టుకు సమర్పించిన చార్జిషీట్ అదారంగా ...డిచ్ పల్లి మండలం దూస్ గామ్ గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు మాదిగ కులానికి చెందినగర్క సురేష్ మరో ఇరవై రెండు మంది కులస్థులు విడిసి వారిని అన్ని ప్రధాన పదవులుమీరే అనుభవిస్తున్నారు మాకు కూడా ఒక సంవత్సరం అట్టి పదవులు అప్పగించాలని డిమాండ్చేశారు. వీడీసీ సమావేశంలో 2021 ఆగస్టు 21 న విడిసి భవనం దగ్గరికి సురేష్ ఇతరులు కలిసివెళ్లి లక్ష్మణ్, మోహన్, రాజయ్య, సర్పంచ్ శివాయోళ్ల శివారెడ్డి, శివాయోళ్ల గంగారెడ్డి లను కలిసి విడిసి విషయమైమరోకమారు మాట్లాడారు. "మీరు చేసేది ఏందిరా మాదిగ కుక్కల్లారా... మీకు అవసరమాఅడుక్కు తినేటోళ్లు.. మేము పెడితే తినేటోళ్ళు మమ్మల్ని అడుగుతారారా.. మీకుక్కాషియర్ పదవి ఇస్తే మేము వచ్చి మీ మాటలు వినాల.. మీకు ఇస్తే విడిసి పెద్ద మనిషితనంకు రాము ". ప్రజల ముందు బహిరంగ ప్రదేశంలో దూషించి, కులం పేరిటఅవమానించారు. ఈ విషయంలో యాభై మాదిగకుటుంబాలను సాంఘిక బహిష్కరణ చేశారు. 25 ఆగస్టు, 2021 న ఒక శుభకార్యక్రమం కోసం శివారు గ్రామం కులాస్ పూర్ నుండి దళితులలోనే మరొక వర్గం వారినితెచ్చి దూస్ గాంలో డబ్బులు కొట్టించడానికి ప్రయత్నాలు చేశారు.మాకే మరో ఐదు వందలపెంచమంటే పెంచకుండా పోటీగా పక్క గ్రామం వాళ్లను తీసుకొచ్చి మా మధ్య విబేధాలుసృష్టించడానికి ప్రయత్నాలు చేశారు. సదరు నేర అభియోగాలు రుజువు కావడంతో షెడ్యూల్డులులాలు, షెడ్యూల్డ్ తెగల పై అత్యాచార నిరోధక చట్టంలోని సెక్షన్ 3 (1) బహిరంగ ప్రదేశంలో అవమానించడం ప్రకారం ఐదుసంవత్సరాల కఠిన జైలు శిక్షతో పాటు ఐదు వేల రూపాయల జరిమానా, సెక్షన్ 3(1) ప్రకారం ఐదుసంవత్సరాల కఠిన జైలు శిక్షతో పాటు ఐదు వేల రూపాయల జరిమానా విధిస్తూ జడ్జి సుగాలినారాయణ తీర్పు వెలువరించారు. కేసు న్యాయ విచారణ లో ఉండగా రెండవ ముద్దాయి మందజనార్ధన్ గల్ఫ్ దేశానికి వెళ్లగా ఆయన పైన కేసు వేరు చేశారు.ఏడవ ముద్దాయి ఇందూరురాములు మృతి చెందాడు.

భాదిత కుటుంబ పరామర్శ



వేల్పూర్, బతుకమ్మ :మండలంలోని అంక్సాపూర్ గ్రామంలో ఇటీవలే రోడ్డు ప్రమాదంలో మరణించిన పాశపు చిన్నారెడ్డి (సన్నీ) వాళ్ల కుటుంబ సభ్యుల ను రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బాల్కొండ ఇన్చార్జ్ డాక్టర్ ఎలేటి మల్లికార్జున్ రెడ్డి బుధవారం పరామర్శించారు. ఇట్టి కార్యక్రమంలో వేల్పూరు మండల బిజెపి అధ్యక్షులు బేల్దారి నవీన్ , మోర్తాడ్ మండల అధ్యక్షులు శివానందరెడ్డి, పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

ప్రభుత్వ అనుమతులు లేకుండా చెట్ల నరికివేత



తక్షణమే చర్యలు తీసుకోవాలని రేంజ్ అధికారి ఆదేశాలు

వాల్టా చట్టం ప్రకారం కేసులు నమోదు చేయాలని ఆదేశం

ఇందల్వాయి,బతుకమ్మ :వాల్టా చట్టం ప్రకారం కేసులు నమోదు చేసి ఆటవి చట్టాన్ని రక్షించాలని ఇందల్వాయి రేంజ్ అధికారి రవి మోహన్ బట్ ఆదేశాలు జారీ చేశారు, ఈ మేరకు ఆయన ఇందల్వాయి రేంజ్ పరిధిలోని ప్రభుత్వ అనుమతులు లేకుండా చెట్లను నరికి వేస్తున్నారని పక్క సమాచారం మేరకు దాడులు చేయగా నిందితులు దొరికిపోయారు,ఇందల్వాయి ఆటవి





రేంజ్ పరిధిలోని జక్రాన్ పల్లి మండల పరిధిలోని పడకల్ గ్రామపంచాయతీ పరిధిలో సర్వే నంబర్ 1457/4/2/2లో 17 మోతుకు చెట్లు, ఒక వేప చెట్టును నరికివేసినట్లు అటవీశాఖ అధికారులు గుర్తించారు. ఈ ఘటనకు సంబంధించి నిజామాబాద్‌కు చెందిన సర్దార్ జస్పాల్ కపుల్ సింగ్‌గా గుర్తించినట్లు అధికారులు తెలిపారు.ఈ సందర్భంగా ఇందల్వాయి ఎఫ్‌ఆర్ఓ రవి మోహన్ భట్ మాట్లాడుతూ.. వాల్టా చట్టం ప్రకారం చెట్లను అనుమతి లేకుండా నరికివేయడం, అడవి జంతువులను వేటాడడం వంటి చర్యలకు పాల్పడితే చట్టపరంగా కఠిన శిక్షలు ఉంటాయని హెచ్చరించారు. విలువైన చెట్లను నరికివేయడం విచారకరమని, ప్రకృతి సంపదను కాపాడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు.మండల ప్రజలకు, గ్రామాల ప్రజలకు పలుమార్లు అవగాహన కల్పించినప్పటికీ కొందరు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. క్షణిక ప్రయోజనాల కోసం చెట్లను నరకడం, అడవి జంతువులను చంపడం, అటవీ భూములను ఆక్రమించడం వంటి చర్యలకు పాల్పడితే వాల్టా చట్టం కింద కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో నిజామాబాద్ డివిజన్ అటవీశాఖ అధికారి, సెక్షన్ ఆఫీసర్ సురేందర్, ఎఫ్‌ఆర్ఓ రవి మోహన్ భట్, బీట్ అధికారులు పాల్గొన్నారు.

క్యాన్సర్‌ను నయం చేస్తామంటూ


సోషల్ మీడియాలో తెగ ప్రచారం

హెచ్చరిస్తున్న వైద్య నిపుణులు..

వెబ్ డెస్క్, బతుకమ్మ:క్యాన్సర్ అనేది ఒకే రకమైన వ్యాధి కాదు. దాని రకం, దశ, రోగి ఆరోగ్య పరిస్థితిని బట్టి చికిత్స మారుతుంది. అయినప్పటికీ, సామాజిక మాధ్యమాల్లో నిరూపణ లేని చికిత్సా పద్ధతులను ఆధునిక వైద్యానికి ప్రత్యామ్నాయాలుగా ప్రచారం చేస్తున్నారు. క్యాన్సర్ నిర్ధారణ అయినప్పుడు రోగులు, వారి కుటుంబ సభ్యులు భయం, ఆందోళనకు గురవుతారు. సరైన సమాచారం, చికిత్స కోసం వైద్యులను సంప్రదించడంతో పాటు సామాజిక మాధ్యమాలు, ఆన్‌లైన్ వీడియోలు, సంప్రదాయ పద్ధతులు, ఇతరుల అనుభవాలపై ఆధారపడుతుంటారు. అయితే, ఇలాంటి సమయంలో తప్పుడు ప్రచారాన్ని నమ్మడం చికిత్స నిర్ణయాలపై ప్రభావం చూపుతుంది. క్యాన్సర్ చికిత్సలో ఆశ చాలా ముఖ్యం. కానీ శాస్త్రీయ ఆధారాలు లేని హామీలపై ఆశ ఆధారపడకూడదు.

సోషల్ మీడియాలో పెరుగుతున్న ప్రచారం..

సామాజిక మాధ్యమాల్లో కొన్ని ప్రత్యామ్నాయ చికిత్సలు క్యాన్సర్‌ను పూర్తిగా నయం చేస్తాయని, ఆధునిక వైద్య చికిత్సలు హానికరమని ప్రచారం చేస్తున్నారు. కొందరు తమకు నయమైందంటూ వ్యక్తిగత అనుభవాలను పంచుకుంటారు. అయితే, ఒకరి అనుభవం ఆధారంగా ఏదైనా మందు కణితిని తగ్గిస్తుందని, క్యాన్సర్ మళ్లీ రాకుండా అడ్డుకుంటుందని లేదా ప్రాణాపాయం తగ్గిస్తుందని నిర్ధారించలేం. ఇలాంటి వాదనలకు శాస్త్రీయ పరిశోధనలు, విశ్వసనీయమైన వైద్య



ఆధారాలు అవసరం. ముఖ్యంగా క్యాన్సర్‌ను పూర్తిగా నయం చేస్తామనే హామీలు, రహస్య చికిత్సా సూత్రాలు, వైద్యులు సూచించిన మందులు ఆపేయాలనే సలహాల పట్ల అప్రమత్తంగా ఉండాలి. నిరూపణ లేని చికిత్సలను నమ్మడం వల్ల అసలు చికిత్స ఆలస్యం అవుతుంది. సహజసిద్ధమైన పదార్థాలు కూడా క్యాన్సర్ మందులతో ప్రతిచర్యకు కారణమై వాటి పనితీరును మార్చే అవకాశం ఉంటుంది. అందుకే వాడుతున్న ప్రతి సంప్రదాయ ఔషధం, పోషకాహార సప్లిమెంట్ గురించి వైద్యుడికి తెలియజేయాలి. ఫలితాలు రాకపోతే ఆర్థిక నష్టం, మానసిక ఒత్తిడి కూడా ఎదురవుతాయి.

నిపుణులను సంప్రదించాలి..

శాస్త్రీయ ఆధారాలతో కూడిన చికిత్సలో పరిశోధనల ఫలితాలు, వైద్యుల అనుభవం, రోగి అవసరాలను పరిగణనలోకి తీసుకుంటారు. క్యాన్సర్ రకం, దశ, జన్యు లక్షణాలు, సాధారణ ఆరోగ్య పరిస్థితి, చికిత్సకు శరీరం స్పందించే తీరును బట్టి చికిత్సను నిర్ణయిస్తారు. వైద్యులు, శస్త్రచికిత్స నిపుణులు, రేడియేషన్ నిపుణులు, రేడియాలజిస్టులు, పాథాలజిస్టులతో కూడిన బృందం రోగి పరిస్థితిని సమగ్రంగా పరిశీలిస్తుంది. చికిత్సపై సందేహాలుంటే అర్హత కలిగిన మరో నిపుణుడి నుంచి రెండో అభిప్రాయం తీసుకోవచ్చు. యోగా, ధ్యానం, కౌన్సెలింగ్ వంటి పద్ధతులు చికిత్స సమయంలో మానసిక ప్రశాంతతకు, ఆరోగ్య మెరుగుదలకు తోడ్పడతాయి. అయితే, ఇవి క్యాన్సర్ చికిత్సకు ప్రత్యామ్నాయాలు కావు. వీటిని ప్రారంభించే ముందు వైద్యుడి సలహా తీసుకోవాలి.

ముందే అన్నీ తెలుసుకోవాలి..

ఏదైనా ప్రత్యామ్నాయ చికిత్సను ప్రయత్నించే ముందు అది ఆరోగ్యానికి తోడ్పడడానికా, లక్షణాలను తగ్గించడానికా, క్యాన్సర్‌ను నయం చేయడానికా అనే విషయాన్ని తెలుసుకోవాలి. దానికి శాస్త్రీయ పరిశోధనల ఆధారాలు ఉన్నాయా, వాడుతున్న మందులతో ప్రతిచర్య ఉంటుందా అని వైద్యుడిని అడగాలి. కచ్చితంగా నయం చేస్తామని హామీ ఇచ్చే ప్రకటనలు, వెంటనే డబ్బు చెల్లించాలని ఒత్తిడి చేసే వ్యక్తులు, వైద్య సలహా తీసుకోవద్దని చెప్పేవారి పట్ల జాగ్రత్తగా ఉండాలి. క్యాన్సర్ రోగులు తమ సందేహాలను వైద్యులతో స్పష్టంగా చర్చించగలగాలి. వైద్యులు చికిత్స ఎందుకు సూచిస్తున్నారు, దాని వల్ల కలిగే ప్రయోజనాలు, పరిమితులు ఏమిటో వివరించాలి. సరైన సమాచారం, నమ్మకమైన వైద్య సలహా అందుబాటులో ఉంటే తప్పుడు ప్రచారాన్ని నమ్మి చికిత్సకు దూరమయ్యే ప్రమాదాన్ని తగ్గించవచ్చని నిపుణులు చెబుతున్నారు.

గులిమి అంటే ఏమిటి.. దీని వల్ల లాభమా, నష్టమా.. తరచూ తొలగించాలా..?

వెబ్ డెస్క్, బతుకమ్మ: చెవిలో ఏర్పడే గులిమిని వైద్య పరిభాషలో సెరుమెన్ అంటారు. ఈ పదం గ్రీకు భాషలోని కెరోస్ అనే పదం నుంచి వచ్చింది. దాని అర్థం తేనెటీగల మైనం. పురాతన కాలం నుంచే చెవిలో గులిమి గురించి మనుషులు ఆసక్తి చూపుతున్నారు. ప్రపంచంలోని వివిధ పురావస్తు ప్రదేశాల్లో గులిమిని తొలగించేందుకు ఉపయోగించే చిన్న పరికరాలు, చెంచాల వంటి వస్తువులు బయటపడ్డాయి. చెవిలో గులిమిని తొలగించాలా వద్దా అనే సందేహం ఇప్పటికీ చాలామందికి ఉంటుంది. అయితే, వైద్యుల అభిప్రాయం ప్రకారం చెవులు సహజంగానే తమను తాము శుభ్రం చేసుకుంటాయి. గులిమి చెవి లోపలి భాగాన్ని తేమగా ఉంచడమే కాకుండా, ఇన్ఫెక్షన్ల నుంచి రక్షిస్తుంది. దుమ్ము, ధూళి, ఇతర చిన్న కణాలు కర్ణభేరి వరకు చేరకుండా అడ్డుకుంటుంది. చెవిలోకి వస్తువులు పెట్టి గులిమిని తొలగించేందుకు ప్రయత్నిస్తే అది మరింత లోపలికి వెళ్లే ప్రమాదం ఉంటుంది. అలాగే చెవి లోపలి సున్నితమైన చర్మానికి గాయాలు అయ్యే అవకాశం ఉంటుంది.

గులిమితో ఏం జరుగుతుంది..

చెవిలో గులిమి పేరుకుపోయి దారి మూసుకుపోవడం అమెరికా జనాభాలో సుమారు ఐదో వంతు మందికి ఎదురవుతున్న సమస్య. దీనివల్ల ఏటా దాదాపు 1.2 కోట్ల మంది వైద్యులను సంప్రదిస్తున్నారు. చెవుల్లో పెట్టుకునే ఇయర్‌బడ్స్, వినికిడి పరికరాల వాడకం కూడా గులిమి పేరుకుపోవడానికి కారణం అవుతాయి. పిల్లలు కొన్నిసార్లు లెగో ముక్కలు, రబ్బర్లు వంటి వస్తువులను చెవిలో పెట్టుకుంటారు. పెద్దవారి చెవుల్లో చీమలు, బీటిల్స్, ఈగలు, బొద్దింకలు వంటి కీటకాలు చిక్కుకోవడం కూడా జరుగుతుంది. చెవిలో గులిమి కీటకాలను అడ్డుకునే సహజ రక్షణ కవచంలా పనిచేస్తుందా అనే విషయాన్ని తెలుసుకోవడానికి పరిశోధకులు ప్రయోగాలు చేశారు. చీమలు చెవి లోపలికి వెళ్లే పరిస్థితిని అనుకరించేందుకు గులిమి పూసిన గాజు పాత్రలను ఉపయోగించారు. గరుకుగా ఉన్న గులిమిపై చీమలు నెమ్మదిగా కదిలినా, వాటి కాళ్లలోని గోళ్ల సాయంతో పైకి ఎక్కగలిగాయి. కానీ నునుపైన గులిమిపైకి ఎక్కడానికి ప్రయత్నించినప్పుడు వెంటనే జారిపడ్డాయి. గులిమి పూసిన సన్నని మార్గంలో చీమలను పంపినప్పుడు వాటి శరీరాలకు గులిమి అంటుకుంది. దాన్ని తొలగించుకునేందుకు అవి తీవ్రంగా ప్రయత్నించినా, కొన్ని నిమిషాల తర్వాత కూడా శరీరంలోని కొన్ని భాగాల్లో గులిమి మిగిలిపోయింది.

రామన్నపేట్ హైస్కూల్‌కు ఏబీపీఎస్ విరాళం

ఆడపిల్లల టాయిలెట్ల నిర్మాణానికి రూ. 5లక్షల 20 వేల నిధులు



వేల్మూర్, బతుకమ్మ: అఖిల భారత ప్రబోధ ఎడ్యుకేషనల్ సోషల్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో మండలంలోని రామన్నపేట హై స్కూల్ అభివృద్ధికి సొసైటీ నేషనల్ ప్రెసిడెంట్ సుమీర్ ప్రభోద విరాళాన్ని బుధవారం ప్రకటించారు. హై స్కూల్ ఆడపిల్లలకు టాయిలెట్స్ నిర్మాణం కొరకు రూ. 5 లక్షల ఇరవై వేల నిధులను ఈ సొసైటీ ద్వారా ఆయన నిధులు సమకూర్చి నిర్మాణం పనులకు శంకుస్థాపన చేశారు. ఈ టాయిలెట్స్ పనులు జనవరి చివరి వరకు ప్రారంభించుకునేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు ఈ నిధులు సమకూర్చినందుకు గ్రామం తరపున సర్పంచ్ నవీన్, స్కూల్ హెచ్ఎం శివాజీలు ప్రభోదకు కృతజ్ఞతలు తెలియజేసి, ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రైమర్ స్కూల్ హెచ్ఎం నరేందర్, ఉపాధ్యాయ బృందం తో పాటు ఏబీపీఎస్ సొసైటీ జాతీయ సలహాదారులు శోభన్ రెడ్డి, వార్డు మెంబర్ గణేష్, యూత్ కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు నితిన్, మోహన్, బాబురావు, గిరీష్ యువకులు పాల్గొన్నారు.



కాకతీయ నగర్‌లో పేకాట స్థావరంపై పోలీస్‌ల దాడి



కామారెడ్డి, బతుకమ్మ :కామారెడ్డి జిల్లా దేవునిపల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలోని కాకతీయ నగర్‌లో పేకాట ఆడుతున్న స్థావరంపై ఎస్ హెచ్ ఓ రంజిత్, సిబ్బందితో కలిసి బుధవారం రాత్రి దాడి చేశారు. ఈ దాడిలో పేకాట ఆడుతున్న ఆరుగురిని అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుంచి రూ.1.40 లక్షల నగదు, ఒక స్కూటీ, పేక ముక్కలను స్వాధీనం చేసుకున్నారు. నిందితులపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ రంజిత్ తెలిపారు.